**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది : 29.12.2024** **సమయం : 13.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. 75 ఏళ్ళ భారత రాజ్యాంగంతో ప్రజలంతా అనుసంధానం కావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.
2. జనవరి 13 నుంచి జరిగే ప్రయాగ్ రాజ్ మహాకుంభమేళా పూర్తి సమాచారాన్ని కృత్రిమ మేధా చాట్ బాట్ ద్వారా 14 భారతీయ భాషల్లో పొందవచ్చని ప్రధానమంత్రి ఈ రోజు ఆకాశవాణి మన్ కీ బాత్ ప్రసంగంలో తెలిపారు.
3. దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులర్పించేందుకు తెలంగాణ శాసనసభ రేపు ప్రత్యేకంగా సమావేశం అవుతుంది.
4. హైదరాబాద్ లో జనవరి 1 నుంచి ప్రారంభమయ్యే అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన – నుమాయిష్ కు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి.

..............................................................

**మన్ కీ బాత్**

భారత రాజ్యాంగం అమలు లోకి వచ్చి 2025 జనవరి 26 నాటికి 75 సంవత్సరాలు పూర్తి కావడం ఎంతో గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ సంవత్సరం నవంబర్ 26 న రాజ్యాంగ దినోత్సవం నుండి ఏడాది పాటు కొనసాగే అనేక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని, దేశ పౌరులను రాజ్యాంగ వారసత్వంతో అనుసంధానం చేసేందుకు

ఏర్పాటయిన ప్రత్యేక వెబ్ సైట్ constitution75.com లో రాజ్యాంగ ప్రవేశికను చదివిన వారు వీడియోలను అప్‌లోడ్ చేయవచ్చని ప్రధానమంత్రి ఈ రోజు ఆకాశవాణి మన్ కీ బాత్ ప్రసంగం లో తెలిపారు.

BYTE

జనవరి 13వ తేదీ నుంచి ప్రయాగ్‌రాజ్‌లో జరిగే మహా కుంభమేళాకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఈసారి మహాకుంభమేళా ఐక్యతా మహాకుంభ మంత్రానికి బలం చేకూరుస్తుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. డిజిటల్ నావిగేషన్ సహాయంతో వివిధ ఘాట్‌లు, దేవాలయాలు, సాధువుల నివాసాలకు, పార్కింగ్ స్థలాన్ని సులభంగా చేరుకోవచ్చని తెలిపారు. మొదటిసారిగా కుంభమేళాలో కృత్రిమ మేధ చాట్‌బాట్ ద్వారా ప్రతి సమాచారాన్ని 11 భారతీయ భాషల్లో పొందవచ్చునని తెలిపారు. మహాకుంభమేళాకు వెళ్ళేవారు #EktaKaMahaKumbh ట్యాగ్ తో సెల్ఫీని అప్‌లోడ్ చేయాలని సూచించారు.

BYTE

పిల్లలకు ఎంతో ఇష్టమైన క్రిష్, త్రిష్, బాల్టీబాయ్ అంటే KTB - భారత్ హై హమ్ రెండవ సీజన్ కూడా వచ్చిందని, ఈ మూడు యానిమేషన్ పాత్రలు భారత స్వాతంత్ర్య పోరాటంలో పెద్దగా ప్రచారానికి నోచుకోని నాయకులు,నాయకురాళ్ల గురించి చెబుతాయని ప్రధాని చెప్పారు.

BYTE

వచ్చే ఏడాది మన దేశంలో తొలిసారి జరగబోతున్న ప్రపంచ దృశ్య శ్రవణ వినోద శిఖరాగ్ర సమావేశం- వేవ్స్ సమ్మిట్ భారతదేశ సృజనాత్మక ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పే గొప్ప అవకాశం అని ప్రధాన మంత్రి అన్నారు. ప్రపంచ కంటెంట్ సృష్టికి భారతదేశాన్ని కేంద్రంగా మార్చే ఈ శిఖరాగ్ర సమావేశంలో, దేశంలోని వినోద, సృజనాత్మక పరిశ్రమతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు ఇచ్చారు.

BYTE

భారతీయ సంస్కృతి  నేడు ప్రపంచంలోని ప్రతి మూల ఎలా వ్యాపిస్తోందని, 23 వేల మంది విద్యార్థులు పెయింటింగ్ పోటీలో పాల్గొని భారత్- ఈజిప్టు దేశాల మధ్య ఉన్న చారిత్రక సంబంధాలను తెలిపే చిత్రాలను రూపొందించడం, దక్షిణ అమెరికాలోని పరాగ్వే భారత రాయబార కార్యాలయంలో ఎరికా హ్యుబర్ అనే మహిళ ఉచిత ఆయుర్వేద సలహాలను అందిస్తుండడం గర్వకారణమని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

BYTE

దేశవ్యాప్తంగా ప్రజలు క్రీడలు, ఫిట్‌నెస్‌ను తమ దినచర్యలో భాగంగా చేసుకుంటున్నందుకు సంతోషంగా ఉందని, కాశ్మీర్‌లో స్కీయింగ్ నుంచి గుజరాత్‌లో గాలిపటాలు ఎగరేయడం వరకు ఎక్కడ చూసినా క్రీడల పట్ల ఉత్సాహం కనిపిస్తోందని ప్రధాని అన్నారు. ఒకప్పుడు మావోయిస్టుల హింసాకాండకు సాక్ష్యంగా నిలిచిన  బస్తర్ ప్రాంతంలో ఒలింపిక్స్ జరగడం అందరికీ సంతోషం కలిగిస్తుందని, ఇతర ప్రాంతాల్లో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలను ప్రోత్సహించాలని కోరారు. - #ఖేలేగా భారత్ – జీతేగా భారత్- హ్యాష్ ట్యాగ్ తో తమ ప్రాంతంలోని క్రీడా ప్రతిభ కథనాలను పంచుకో వాలని కోరారు.

BYTE

భారతదేశం ఆరోగ్య రంగంలో సాధించిన రెండు విజయాలు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నాయని, మలేరియాపై పోరాటంలో మొదటి గెలుపు సాధించామని, దేశంలో మలేరియా కేసులు, మరణాలు 2015-2023 మధ్య కాలంలో 80 శాతం తగ్గడం చిన్న విషయం కాదని ప్రధానమంత్రి తెలిపారు. అలాగే క్యాన్సర్‌తో పోరాటంలో కూడా మన దేశం గొప్ప పురోగతి సాధించిందని,  ఇప్పుడు భారతదేశంలో క్యాన్సర్‌కు చికిత్సను సకాలంలో ప్రారంభించే అవకాశం గణనీయంగా పెరిగిందని చెప్పారు. 'ఆయుష్మాన్ భారత్' పథకం కూడా క్యాన్సర్ చికిత్సలో  గొప్ప సహకారం అందిస్తోందని అన్నారు.

BYTE

**మన్ కీ బాత్ - రియాక్షన్**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగంపై
పలువురి స్పందన

BYTES

ప్రకటన

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగానికి తెలుగు అనువాదం ఈ రాత్రి 8 గంటలకు పునప్రసారం అవుతుంది

**అసెంబ్లీ**

దివంగత మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించేందుకు తెలంగాణా శాసనసభ రేపు ప్రత్యేకంగా సమావేశమవుతోంది. శాసనసభ నాలుగో విడతలో రెండో సమావేశంగా ఈ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యేలందరూ ఈ సమావేశానికి హాజరు కావాలని శాసనసభ కార్యదర్శి కోరారు. రేపటి సమావేశంలో మన్మోహన్ సింగ్ మృతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాప తీర్మానం ప్రవేశ పెడతారు. కాగా, శాసనసభ ప్రత్యేక సమావేశం దృష్ట్యా రేపు జరగాల్సిన మంత్రిమండలి సమావేశాన్ని వాయిదా వేశారు. (DESK)

**నుమాయిష్**

హైదరాబాద్ లో జనవరి 1వ తేదీ నుంచి జరిగే అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన – నుమాయిష్ కు పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఫిబ్రవరి 15వ తేదీ వరకు 46 రోజుల పాటు జరిగే ఈ పారిశ్రామిక ప్రదర్శనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు. ఈ ఎగ్జిబిషన్ లో సుమారు 2000 స్టాల్స్ ఏర్పాట్లు చేసేందుకు

అనుమతులు తీసుకున్నారు. ఎగ్జిబిషన్ జరిగే రోజుల్లో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడిపేందుకు ఆర్ టి సి సన్నాహాలు చేస్తుంది. మరోవైపు హైదరాబాద్ మెట్రో కూడా రాత్రి చివరి రైళ్ళ సమయాన్ని పెంచేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తుంది.

డెస్క్